# కోట్లకు అభినందనలు తెలిపిన... నాగరాజు..



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి:-జూలై 25 మాజీ కేంద్ర రైల్వే సహాయ మంత్రి డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య రెడ్డి కి ప్రభుత్వ జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్ ఏఈ నాగరాజు గౌడ్ అభినందనలు తెలియజేశారు. గురువారం స్థానిక ముక్తేశ్వరాలయంలో ఏర్పాటు చేసిన వినియోగదారుల చైతన్య కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన విజిలెన్స్ కమిటీ మెంబర్ ఏ.ఈ నాగరాజు గౌడ్ మాట్లాడుతూ భారతదేశానికి స్వరాజ్యం వచ్చి 77 సంవత్సరాలు అవుతున్న డోన్ రైల్వే స్టేషన్ కు ఇంతవరకు ఎవరు ఎటువంటి నిధులను తీసుకొని రాలేదు, ప్రస్తుతం డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్యప్రకాశ్ రెడ్డి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ సహాయంతో కోట్లాది రూపాయలు నిధులను మంజూరు చేయించి డోన్ నంద్యాల రైల్వే స్టేషన్లకు అమృత్ భారత్ పథకమును తీసుకొని వచ్చి డోన్, నంద్యాల రైల్వే స్టేషన్లను దేశానికి ఆదర్శ మోడల్ గా తీర్చిదిద్దడానికి సన్నాహం చేస్తున్న కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి కి ఏ.ఈ నాగరాజు మరియు వినియోగదారుల సంఘం సభ్యులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డోన్ తాలూకా వినియోగదారుల రక్షణ సంఘం ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ మల్లికార్జున స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జూలై 25-జిల్లా వ్యవసాయ అధికారి వై. వి.మురళీ కృష్ణ నంద్యాల మండలం లోని ఎరువుల దుకాణాల యందు ఆకస్మిక తనిఖీ చేశారు . నంద్యాల పట్టణంలో శివ సంతోష్ రెడ్డి ఏజెన్సీస్ ఎరువులు పురుగుమందుల దుకాణాల యందు స్టాక్ నిలువలు,స్టాక్ బుక్ రిజిస్టర్స్ ,బిల్ బుక్స్,మరియు ఇతర ద్రువపత్రాలు తనిఖీ చేశారు . రిజిస్టర్ నిర్వహణలో పలు సూచనలు చేశారు .అదేవిధంగా జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ హోల్ సేల్ మరియు రిటైల్ ఎరువు దుకాణం యజమానులు ఖరీఫ్ సీజన్ కి ఎరువుల కొరత లేకుండా ఎరువులు నిలువ చేసుకోవాలని,హోల్ సేల్ డీలర్లు ,రిటైల్ డీలర్లకు మరియు రైతులకు ఎరువుల కొరత రాకుండా సక్రమంగా సరఫరా చెయ్యాలని, రిజిస్టర్ మరియు గ్రౌండ్ బ్యాలెన్స్ సమానంగా ఉండేట్లు చూసుకోవాలని, స్టాక్ రిజిస్టర్ లు గోడౌన్ ప్రకారం మరియు గ్రేడ్ ప్రకారం నిర్వహించాలని,అదేవిధంగా ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు విక్రయించరాదనీ ,రైతులకు కావల్సిన ఎరువులు మాత్రమే విక్రయించాలని వాటికి ఇతర ఎరువులు అంటించరాదని హెచ్చరించారు . డీలర్లు అందరూ ఫ్ చీ ఓ 1985 కి అనుగుణంగా ఎరువుల వ్యాపారం చేసుకోవాలని, 1985 కి అనుగుణంగా చెయ్యని యెడల చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు .ఈ తనిఖీలో సహాయ వ్యవసాయ సంచాలకులు రాజశేఖర్ మరియు మండల వ్యవసాయ అధికారి ప్రసాద రావు పాల్గొన్నారు.

# విస్తృతంగా ఆల్ ఇండియా మిల్లి కౌన్సిల్ కార్యక్రమాలు

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జూలై 25-నంద్యాలలో విస్తృతంగా అల్ ఇండియా మిల్లి కౌన్సిల్ కార్యక్రమాలు నిర్వహిస్తామని కౌన్సిల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జిఎం గౌస్, హాఫిజ్ సలీమ్ పర్వేజ్ లు తెలిపారు. గురువారం ఆల్ ఇండియా మిల్లీ కౌన్సిల్ జిల్లా సమావేశం ఎన్జీవోస్ కాలనీలోని జిల్లా అధ్యక్షులు జిఎం గౌస్ అధ్యక్షతన మిల్లి కౌన్సిల్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆల్ ఇండియా మిల్లీ కౌన్సిల్ జిల్లా గవర్నర్ మౌలానా అబ్దుల్ మజీద్, అధ్యక్ష, కార్యదర్సులు జిఎం గౌస్, హాఫిజ్ సలీమ్, ప్రచార కార్యదర్శి ఉస్మాన్ బాషాలు మాట్లాడుతూ ఆల్ ఇండియా మిల్లీ కౌన్సిల్ రాబోయే కాలంలో విస్తృతంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. బాలికలకు ఉచిత విద్య, ఉచిత వైద్యం, పేదల అభ్యున్నతికి ఆపన్న హస్తం అందించేందుకు రుణ సదుపాయాలు, ప్రజల్లో అవగాహనా సదస్సులు నిర్వహించడం తదితర కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. అనంతరం ఆల్ ఇండియా మిల్లి కౌన్సిల్ రాష్ట్ర పోలిటకల్ కార్యదర్శిగా పఠాన్ మస్తాన్ ఖాన్ ను ఎంపిక చేసినట్లు నియామాకపత్రం అందజేశారు.రాబోయే ఆగస్టు నెల 25వ తేది జిల్లా స్థాయి సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మిల్లి కౌన్సిల్ జిల్లా కమిటీ సభ్యులు కానాల రజాక్, వెలుగోడు మౌలానా నయీమ్, మౌలానా సులేమాన్ ఆత్మకూరు, నంద్యాల నుండి ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.



# యజమానులు హుందాగా వ్యవహరించి సమ్మెను పరిష్కరించాలి...



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి: -జూలై 25 లారీ యజమానులు హుందాగా వ్యవహరించాలని సమ్మెను సామరస్యంగా పరిష్కరించాలని మోటార్ వర్కర్స్ యూనియన్ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి వై.ఎల్లయ్య,డోన్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఏవి.భాస్కర్ రెడ్డి టి.శివరాం లారీ యజమానులను డిమాండ్ చేశారు.3వ రోజు సమ్మె సందర్భంగా గురువారం స్థానిక కోట్ల వారి పల్లి సర్కిల్ నందు ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా లారీ డ్రైవర్లకు క్లీనర్లకు వేతనాలు పెంచకుంటే సమ్మె ఆపేది లేదని ఇంకా ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు.లారీ డ్రైవర్లు ఎవ్వరి దయాదాక్షిణ్యలపై ఆధారపడి బ్రతకడం లేదని ప్రాణాలకు తెగించి చెమటోడ్చి పనిచేస్తున్నారని కష్టానికి తగిన ప్రతిఫలం అడుగుతున్నారు అన్నారు.రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే వేతన ఒప్పంద కాలపరిమితి జనవరి 31 నాటికి ముగిసింది కావున ఒప్పందం జరిగిన నాటితో పోల్చితే నేడు నిత్యవసర వస్తువుల ధరలు గానీ,ఇతరత్రా అన్ని రకాల ధరలు ఎన్నో రెట్లు పెరిగి ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు.దిన దినానికి అదుపు లేక పెరుగుతున్న ధరలతో లారీ డ్రైవర్లు క్లీనర్లు కుటుంబాలను పోషించుకోలేక చాలా అవస్థలు పడుతున్నారన్నారు.కావున ప్రస్తుత ధరలకు అనుగుణంగా జీతభత్యాలను పెంచితే తప్ప కుటుంబాలను కనీస జీవన స్థాయిలోనైనా పోషించుకోలేని పరిస్థితులు ఎదురవుతున్నాయని కావున లారీ యజమానులు లారీ కార్మికుల జీవన స్తితి గతులను దృష్టిలో ఉంచుకొని జీతభత్యాలను పెంచాలని వారు అన్నారు.కర్నూలులో ఉప కార్మిక కమిషనర్ గారి సమక్షంలో పలు దఫాలుగా అదేవిధంగా నిన్నటి దినం స్థానిక పట్టణ పోలీస్ స్టేషన్ నందు సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ గారి సమక్షంలో కూడా చర్చలు జరిగాయని కానీ లారీ యజమానుల మొండి వైఖరిలో మాత్రం మార్పు రావడం లేదని మరోవైపు అసభ్య పదజాలంతో డ్రైవర్లను దూషిస్తూ భయ భ్రాంతులకు గురి చేస్తున్నారని కార్మికులపై దౌర్జన్యాలతో లారీలను నడుపుకోలేమన్న విషయాన్ని వారు గ్రహించాలని హితవు పలికారు.ఏది ఏమైనా సమస్యను సామరస్యంగా పరిష్కరించి కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మోటార్ వర్కర్స్ యూనియన్ నాయకులు వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్ రెడ్డి,ఆదినారాయణ రెడ్డి,కిట్టు,మద్దిలేటి,బోగేశ్వర్ రెడ్డి,మహానంది,కృష్ణారెడ్డి, రామచంద్రుడు,పుల్లయ్య,డోన్,ప్యాపిలి మండలాలలోని వివిధ గ్రామాల డ్రైవర్లు క్లీనర్లు పాల్గొన్నారు.

# సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన డోన్ పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల





డోన్ పట్టణం పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ప్రధానోపాధ్యాయులు వెంకట సుబ్బారెడ్డి అధ్యక్షతన నేడు శిక్షా సప్తాహ్ లో భాగంగా 4వ రోజు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు లీలావతమ్మ, రాధ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు కళ్లు, పాటలు, నృత్యం పట్ల ఆసక్తి కనపరచి అన్ని కళలలో ప్రావీణ్యం సంపాదించాలని పిలుపునిచ్చారు. దాని వల్ల పిల్లలు మంచి శారీరక, మానసిక లక్షణాలను పెంపొందించుకొని, ఆరోగ్యవంతమైన జీవితం గడుపుతారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు దేశభక్తిని ప్రేరేపించే గీతాలకు నృత్యం చేశారు. వారికి ఉపాధ్యాయులు దేవేంద్రప్ప, సురేష్ బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు సుబ్బారెడ్డి, వెంకట రమణ,రవి శేఖర్, లక్ష్మయ్య,అల్లిపీరా, రఘునాథ్, ఎస్తేరమ్మ, లక్ష్మి కాంత రెడ్డి, మద్దిలేటి, సుబ్బారాయుడు, మధుసూదన్ రెడ్డి, సుభాన్, శ్రీనివాసులు, జయసుబ్బరాయుడు, శివన్న, ఆదినారాయణ, సంజీవరెడ్డి, లక్ష్మి ప్రభావతి, హుస్సేన్ భాను, మునిరాజు, ప్రసాద్ రావు, మహేష్, అల్లిపీరా, తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ లో శ్రీశైలం రైల్వే కనెక్టివిటి ఏమైంది

## నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జూలై 25-నంద్యాల పార్లమెంట్ పరిధిలో ని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీశైలంకు రైల్వే కనెక్టివిటీ ఎంత వరకు వచ్చిందని, ఆంధ్రప్రదేశ్ లో జాతీయ ఆహార భద్రత చట్టం అమలు వివరాలు తెలుపాలని కేంద్ర రైల్వే, సమాచార, బ్రాడ్కాస్టింగ్, ఎలక్ట్రానిక్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖ మంత్రి అశ్వనీ వైష్టవ్ ను, కేంద్ర వినియోగధారుల, ఆహార, ప్రజాపంపిణి మంత్రి నిముబెన్ జయంతి భాయ్ బంచానియా లను నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు . బైరెడ్డి శబరి లోక్ సభలో ప్రశ్నించారు.ఆంధ్రప్రదేశ్ కోసం పెండింగ్లో ఉన్న రైల్వే లైన్ ప్రాజెక్టులకు సంబందించి ప్రభుత్వం వద్ద డేటా ఉందా, అయితే, వాటి వివరాలు, ఆంధ్రప్రదేశ్ లోని శ్రీశైలానికి కొత్త రైలు మార్గాన్ని వేయడానికి ప్రభుత్వం సాధ్యాసాధ్యాలను పూర్తి చేసిందా, అలా అయితే, వాటి వివరాలు కాకపోతే, దానికి గల కారణాలు, శ్రీశైలానికి రైల్వే కనెక్టివిటీని మెరుగుపరచడానికి రైల్వే బోర్డు ఏదైనా చొరవ తీసుకుందా, అలా అయితే, దాని వివరాలు, నంద్యాలలో డబ్లింగ్, విద్యుదీకరణ పనులు పూర్తయ్యాయా, అలా అయితే, దాని వివరాలు తెలుపాలని శబరి లోక్ సభలో కేంద్రరైల్వే శాఖ మంత్రిని కోరగా రైల్వేలు, సమాచారం, బ్రాడ్కాస్టింగ్, ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిఅశ్విని వైష్ణవ్ సమాధానం ఇస్తూ డా. బైరెడ్డి శబరి ప్రశ్నకు ప్రత్యుత్తరంలో సూచించబడినదని, ఆంధ్ర ప్రదేశ్ లో పెండింగ్ లో ఉన్న రైల్వే లైన్ ప్రాజెక్టులకు సంబంధించి డా. బైరెడ్డి శబరి ప్రశ్నకు రైల్వే ప్రాజెక్టు రాష్ట్ర సరిహద్దుల్లో విస్తరించి ఉండవచ్చు కాబట్టి రాష్ట్రాల వారీగా కాకుండా జోనల్ రైల్వే వారీగా రైల్వే ప్రాజెక్టులు మంజూరు చేయబడ్డాయని, అమలు చేయబడతాయని వివరించారు. 01.04.2024 నాటికి, మొత్తం 41 రైల్వేన్ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులు (17 కొత్త లైన్లు మరియు 24 డబ్లింగ్), మొత్తం 5,329 కి.మీ పొడవును కవర్ చేస్తూ, రూ 73,743 కోట్ల వ్యయంతో, పూర్తిగా/పాకికంగా ఆంధ్రప్రదేశ్లో పడిపోవడం, ప్రణాళిక / ఆమోదం / అమలు ప్రక్రియ దశలో ఉన్నాయని, ఇందులో 1006 కి.మీ పొడవు ప్రారంభించబడిందని, మార్చి 2024 వరకు రూ 24,150 కోట్లు ఖర్చు చేయబడిందని, ఆంధ్రప్రదేశ్లో పూర్తిగా, పాక్షికంగా పడిపోతున్న కొత్త లైన్లు మరియు డబ్లింగ్ ప్రాజెక్టులు దక్షిణ రైల్వే, దక్షిణ మధ్య రైల్వే, నైరుతి రైల్వే, భారతీయ రైల్వేలోని ఈస్ట్ కోస్ట్ రైల్వే జోన్ల పరిధిలోకి వస్తాయని, జోనల్ రైల్వే వారీగా ప్రాజెక్ట్ వివరాలు, వాటి ఖర్చు, ఖర్చు, ఖర్చుతో సహా భారతీయ రైల్వే వెబ్సైట్లో పబ్లిక్ డొమైన్లో అందుబాటులో ఉంచబడ్డాయని కేంద్ర రైల్వే శాఖ మంత్రి తెలిపారు. హైదరాబాద్ (తిమ్మాపూర్) - శ్రీశైలం (103.60 కి.మీ) మధ్య కొత్త రైలు మార్గం కోసం సర్వే జరిగిందని, అయితే ట్రాఫిక్ తక్కువగా ఉండడంతో ప్రాజెక్టను ముందుకు తీసుకెళ్లాలేకపోయామన్నారు.

# ఆళ్లగడ్డ టౌన్ హెడ్ కానిస్టేబుల్ కు పోలీసు లాంచనాలతో అంత్యక్రియలు..

ఆళ్లగడ్డ ప్రతినిధి జూలై 25 విభారె న్యూస్ :-ఆళ్లగడ్డ టౌన్ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ వేల్పుల రంగస్వామి ( హెచ్ సి 1551) గురువారం ఆకస్మికంగా మరణించారు. నంద్యాల జిల్లా ాఖ అది రాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు మృతుడు రంగస్వామి స్వగ్రామమైన మిడుతూరు మండలము తలముడిపి గ్రామంలో నేటి సాయంత్రం ఆయనకు పోలీసులు లాంచనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారిగా ఆత్మకూరు డిఎస్పి శ్రీనివాసరావు జూపాడు బంగ్లా ఎస్ ఐ లక్ష్మీనారాయణ ఆళ్లగడ్డ టౌన్ ఎస్ఐ వెంకటరెడ్డి సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



# చిన్నారి వాసంతి కేసు సిబిసిఐడితో విచారణ జరిపించాలి

## ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య డిమాండ్



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జూలై 25-నందికొట్కూరు తాలూకా పగడాల మండలం ముచ్చుమర్రి గ్రామంలో జరిగిన చిన్నారి వాసంతి జాడ కోసం సిబిసిఐడితో విచారణ జరిపించాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నాయకురాలు డిమాండ్ చేస్తూ నంద్యాల జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణా కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలోఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య..జిల్లా ప్రధాన కార్యదర్శి రజిత.జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీదేవి. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్. షమీం బేగం. జిల్లా సహాయ కార్యదర్శి లక్ష్మీదేవి. జిల్లా ఉపాధ్యక్షురాలు. మృతుజాభి. జిల్లా కోశాధికారి సుశీలమ్మ. జిల్లా నాయకురాలు ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా కమిటీ సమావేశం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీదేవి అధ్యక్ష వహించడం జరిగింది.ఈ సందర్భంగా పై నాయకురాలు మాట్లాడుతూ.రాష్ట్ర జిల్లా వ్యాప్తంగా మహిళలపై దాడులు హత్యాచారాలు తిరుగుతున్న మహిళా హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత ఇలాంటి వాటిపై చర్యలు చేపట్టడంలో పూర్తిగా వైఫల్యం చెందారని విమర్శించారు.నంద్యాల జిల్లా నందికొట్కూరు తాలూకాలోని ముచ్చుమర్రి గ్రామానికి చెందిన వాసంతి అనే 9సంవత్సర బాలిక అత్యాచారం హత్య జరిగిందని తెలిసి 20 రోజులైనా పాప జాడ కని పట్టక లేకపోవడం పోలీసుల వైఫల్యంమే నని అధికారులు వెంటనే సిబి సిఐడి చేత విచారణ జరిపించి వాసంతి కుటుంబ సభ్యులకు న్యాయం చేసి నిందితులను కఠినంగా శిక్షించాలని నాయకురాలు డిమాండ్ చేశారు.

# కుక్కల తో బెంబేలు

## అసిస్టెంట్ కమిషనర్ కు సీపీఐ నాయకులు వినతిపత్రం

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జూలై 25-పట్టణంలో కుక్కల బెడద ఎక్కువవ్వడంతో జనాలు భీతిళ్ళు తున్నారని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు. సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్. పట్టణ కార్యదర్శి కె. ప్రసాద్ గురువారం మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ డాక్టర్ అంకిరెడ్డి కి వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ మాట్లాడుతూ గతంలో చిన్నా పెద్దా అందరిపై దాడులు చేసి గాయపర్చిన సంఘటనలున్నాయి. గుంపులుగా తిరుగుతున్నాయి వాటి నివారణకు చర్యలు చేపట్టాలని కోరుతున్నామని వారు తెలిపారు. అనంతరం మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ డాక్టర్ అంకిరెడ్డి మాట్లాడుతూ పది రోజులలో సమస్య పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు .పది రోజులలో సమస్య పరిష్కారం కాకపోతే భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో నంద్యాల పట్టణంలోని ప్రజలను సమీకరణ చేసి మున్సిపల్ కార్యాలయానికి తాళాలు వేసి మున్సిపల్ కౌన్సిల్ సమావేశం ను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు. డి హెచ్ పి ఎస్ జిల్లా కార్యదర్శి ప్రభాకర్. ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ప్రతాప్. ధనుంజయ్. సిపిఐ గోస్పాడు మండల కార్యదర్శి హరినాథ్. సిపిఐ ఏఐటియుసి నాయకులు ఖలీల్. కరిముల్లా.హుస్సేన్సా.దానం. కలాం. రహీం. సిద్దయ్య. నాగ స్వామి. సుబ్బమ్మ. ఈశ్వరమ్మ. లక్ష్మీదేవి. వరాలు తదితరులు పాల్గొన్నారు.



EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**